www.eenadupratibha.net

*This Question Paper contains 3 Printed Pages.*

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A**.*

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 30***

### మొదటి భాగము

**అ.** ఈ క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** 10 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి. 5

1. ఇంగ్లండు ప్రయాణానికి పార్వతీశం చేసుకొన్న ముందు ఏర్పాట్లు ఏవి?
2. పార్వతీశం వ్యక్తిత్వం ఎట్టిది?

**ఆ.** ఈ క్రింది వాటిలో **ఒక పాత్ర** స్వభావాన్ని గూర్చి 6 వాక్యాలకు మించకుండా రాయండి. 3

3. నిడదవోలు రైల్వే స్టేషనులో టిక్కెట్లు ఇచ్చే గుమాస్తా
4. కుంభకోణం పెద్దమనిషి స్వభావం

**ఇ.** ఈ క్రింది వాటిలో **ఒక సన్నివేశం** ద్వారా మీరు తెలుసుకున్నదేమిటో 6 వాక్యములకు మించకుండా రాయండి. 3

5. 'థామస్ కుక్ కంపెనీ' వారు పార్వతీశానికి కల్పించిన సదుపాయాలను బట్టి మీరేమి గ్రహించారు?
6. మద్రాసు వెళ్ళే రైల్లో పార్వతీశం అనుభవాల ద్వారా మీరేమి గ్రహించారు?

 P.T.O.

www.eenadupratibha.net

www.eenadupratibha.net



## రెండవ భాగము

**అ.** ఈ క్రింది సన్నివేశాలలో **ఒకదానిలో** మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి 6 వాక్యాలకు మించకుండా రాయండి. **3**

7. చెన్నపట్నం సత్రంలో భోజన సన్నివేశంలో పార్వతీశం స్థానంలో మీరున్నట్లయితే ఏం చేసేవారు?

8. చెన్నపట్నంలో టోపీ కొన్న పార్వతీశం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

**ఆ.** ఈ క్రింది సంఘటనలలో **ఒకదానిని** 6 వాక్యాలకు మించకుండా పూరించండి. **3**

9. ఒక సంగతి మట్టుకు ఇక్కడ రాయబుద్ధవుతోంది. పార్వతీశం చూచిన వాటిలో కళ్లా గమ్మత్తుది "అద్దాల మేడ" ............... ఇలా ఎన్నో రకాలు.

10. పార్వతీశం ఒక చేత్తో కత్తి పుచ్చుకొన్నాడు. .......... ఇవ్వేళ లేచిన వేళ మంచిదే అనుకున్నాడు.

**ఇ.** కింది వాటిలో **ఒక అంశం** పైన 15 వాక్యాలు మించకుండా వ్యాసం వ్రాయండి. **5**

11. మాతృభాష ప్రాముఖ్యం

12. ఉగ్రవాదం

13. నీకు నచ్చిన కవి

**ఈ.** కింది వానిలో **ఒక అంశం** పైన లేఖ రాయండి. **5**

14. నచ్చిన రాజకీయ నాయకుని గురించి మిత్రునికి లేఖ వ్రాయండి.

15. రక్తదానం అవసరాన్ని తెలియజేస్తూ మిత్రునికి లేఖ వ్రాయండి.

16. మీ వాడలో ఎక్కువైన దోమలబాధను నివారించడానికి తగుచర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత అధికారికి లేఖ వ్రాయండి.



www.eenadupratibha.net

www.eenadupratibha.net





ఉ. ఈ క్రింది జాతీయాలలో **మూడింటిని** సొంతవాక్యాలలో ప్రయోగించండి. 3

17. గగనకుసుమం

18. దిగ్భ్రాంతి

19. రసాభాసం

20. ఆపాదమస్తకం

21. విశృంఖలవిహారం



www.eenadupratibha.net

www.eenadupratibha.net

*This Question Paper contains 4 Printed Pages.*

**02T(B)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 20***

**సూచన :** విద్యార్థులు సమాధానాలను ఈ ప్రశ్నపత్రం లోనే నిర్దేశించిన విధంగా సంబంధించిన ప్రశ్నల క్రింద ఇచ్చిన ఖాళీస్థలంలోనే రాయాలి.

### మొదటి భాగము

**అ.** ఈ క్రింది గద్యం చదివి దానికింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. **4**

భాష నేర్చుకోవడం రెండు రకాలు. భాషకోసం భాష, విషయం కోసం భాష. భాషాస్వరూప స్వభావాలను సమగ్రంగా అధ్యయనం చేయడం మొదటి రకంలోనిది. శాస్త్రసాంకేతిక విషయాలను, సాహిత్య సాంస్కృతిక విషయాలవంటి వాటినీ అధ్యయనం చెయ్యడం రెండో రకంలోనిది. అలాగే భాషకూడా రెండు రకాలుగా తయారయింది. ప్రాచీన భాష; ఆధునిక భాష. సాహిత్యంలో తరతరాల వారసత్వాన్ని అవగాహన చేసుకొని ఆనందించడానికి ప్రాచీన భాష ఉపయోగిస్తుంది. కాని దాన్ని గురించి చెప్పడానికీ, రాయడానికీ ఆధునిక భాషే కావాలి. ఎందువల్లనంటే ఏకాలంలో జీవించేవాడి ఆలోచనా, అలవాట్లూ ఆకాలంనాటి భాషలోనే సాగుతుంటాయి కనుక. ప్రాచీన భాష ప్రయోజనం పరిమితం. ఆధునిక భాష ప్రయోజనం అపరిమితం. వివిధ శాస్త్ర విషయాలను వివరించడానికే కాదు, పూర్వ భాషా సాహిత్యాలను వివరించడానికి కూడా ఆధునిక భాషే కావాలి.

**ప్రశ్నలు :**

**1.** భాష ఏయే రకాలుగా నేర్చుకొంటాము?

..............................................................................................................................

..............................................................................................................................

**2.** భాష ఎన్నిరకాలుగా తయారయింది?

..............................................................................................................................

..............................................................................................................................



www.eenadupratibha.net

www.eenadupratibha.net



3. ప్రాచీన భాష ఎందుకు ఉపయోగిస్తుంది?

.......................................................................................................

.......................................................................................................

4. ఆధునిక భాష ఉపయోగం ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

ఆ. ఈ క్రింది పద్యాన్ని చదివి దానికింద ఉన్న ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 4

మొదలఁ జూచినఁ గడుగొప్ప పిదపఁగుఱుచ,
యాదిఁ గొంచెము తర్వాత నధికమగుచుఁ
దనరు, దిన పూర్వపరభాగజనితమైన
ఛాయ పోలిక గుజన సజ్జనుల మైత్రి.

ప్రశ్నలు :

5. కుజనుల మైత్రి ఎటువంటిది?

.......................................................................................................

6. సజ్జనుల మైత్రి ఎటువంటిది?

.......................................................................................................

7. కుజన సజ్జనుల మైత్రిని కవి దేనితో పోల్చి చెప్పాడు?

.......................................................................................................

8. ఈ పద్యానికి తగిన శీర్షిక సూచించండి.

.......................................................................................................

## రెండవ భాగము

అ. ఈ కింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చండి. 2

9. చూత్కార పరంపరల్ పయిపయిన్ మధ్యాహ్నమున్ దెల్పెడిన్.

.......................................................................................................

.......................................................................................................



www.eenadupratibha.net

www.eenadupratibha.net



10. రణంబిది విక్రమింపుడీ !

..............................................................................................................

ఆ. ఈ క్రింది వాక్యాలలో క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలు వ్రాయండి. 2

11. వాడు రేపు రావచ్చును.

..............................................................................................................

12. విద్యార్థులు నేడు రాజకీయాలలో ఎంతో ఆసక్తి కలిగియున్నారు.

..............................................................................................................

ఇ. ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చండి. 2

13. "నీవు ఎక్కదలచిన ట్రైను ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు" అని చెప్పాడు ఆరుద్ర.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

ఈ. ఈ క్రింది వాక్యంలో గీత గీసిన మాటను ప్రధానం చేస్తూ వాక్యాన్ని తిరిగి వ్రాయండి. 1

14. తుఫాను హఠాత్తుగా విరుచుకు పడింది.

..............................................................................................................

..............................................................................................................

ఉ. ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి. 1

15. వివిధ కవులచే సుభాషితాలు రచింపబడ్డాయి.

..............................................................................................................

..............................................................................................................



www.eenadupratibha.net

www.eenadupratibha.net



**ఊ.** ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా కూర్చండి. **1**

**16.** మంచి రచనలు వ్రాయండి. మంచి మెప్పు పొందండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

**ఋ.** ఈ క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి. **1**

**17.** నాలో చురుకుదనం ఉంది. జిజ్ఞాస ఉంది.

..........................................................................................................................................

..........................................................................................................................................

**ౠ.** ఈ క్రింది వాటిలో **రెండు** జాతీయాలను వివరించండి. **2**

**18.** అట్టుడికినట్లు

..........................................................................................................................................

..........................................................................................................................................

**19.** ఒరవడి దిద్దు

..........................................................................................................................................

..........................................................................................................................................

**20.** అరణ్యరోదన

..........................................................................................................................................

..........................................................................................................................................

www.eenadupratibha.net



www.eenadupratibha.net